# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
10 మార్చి 2026




## గండిపేట్ మండల విద్యాధికారి నిరంజన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**రాజేంద్రనగర్ మార్చి 9 (నినాదం ):**

మణికొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న వి. నిరంజన్ అదనంగా గండిపేట మండల ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించడంతో సోమవారం మర్యాదపూర్వక కలిసిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, శ్రావణ్, బషీర్,తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా సన్మానం అనంతరం ఎంఈఓ నిరంజన్ మాట్లాడుతూ మండస్థాయిలో అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



## అంకంపాలెంలో ఇందిరమ్మ ఇల్లు శంకస్థాపనలో పాల్గొన్న సర్పంచ్ గురుమూర్తి

**దమ్మపేట, మార్చి 9(నినాదం):**

మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో కూరం రాహేలమ్మ లక్ష్మడు లకు ఇటీవల మంజురైనా ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టిందని పేర్కొన్నారు. అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ ఇంటి బిల్లులు సకాలంలో చెల్లిస్తూ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి నిర్మాణం పూర్తి చేసే విషయంలో సంపూర్ణ సహకారం ప్రజా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. అనంతరం కాకా రమేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని, ఇది పేదల ప్రభుత్వమని అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు ఇచ్చే మంచి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి దిగ్విజయంగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి, ఎన్నో ఏళ్ల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పృధ్వి, వార్డు సభ్యులు కాకా సీత, వల్లెపు వీర్రాజు, నందిగామ గౌతం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో ప్రగతి ప్రణాళికలో పచ్చదనం పరిశుభ్రత

**కల్వకుర్తి, మార్చి 9 (నినాదం)**

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శర్వాణి ఆధ్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులు కలుపు మొక్కలను తీసేయడం, చెత్తను సమకూర్చి సేంద్రియ ఎరువును తయారు చేశారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐకమత్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

### మార్చాల గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి

**కల్వకుర్తి, మార్చి09 (నినాదం) :**

పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ప్రజల ఐకమత్యానికి ప్రతీక అని మార్చాల గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి అన్నారు.సోమవారం కల్వకుర్తి పట్టణంలోని అబూబకర్ మస్జిద్లో ముస్లిం సోదరులకు కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మార్చాల గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి,తనయుడు తలసాని రాజవర్ధన్ రెడ్డితో కలిసి ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మక్బూల్,మైనారిటీ నాయకులు ఇంతియాజ్ ఖాన్,యాహియఖాన్,నాసర్ ఖాన్,జహీర్,ఇంతియాజ్, అంజద్,మస్జిద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసిన తిర్రి అశోక్ గౌడ్

**మల్లూర్, మార్చి 09 (నినాదం):**



మండల కేంద్రమైన తాడిచెర్ల జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సోమవారం తాడిచెర్ల గ్రామంలో ఐదవ వార్డ్ సభ్యులు, ఎన్ హెచ్ ఆర్ జిల్లా సభ్యులు తిర్రి అశోక్ గౌడ్ తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా పది మంది విద్యార్థులకు పరిక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ జిల్లా అధ్యక్షులుగా సంపత్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు కుమారస్వామి, జయభాస్కర్, శ్రీనివాస్, పూర్ణచందర్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్‌కు మటన్ కారణమా..!?

## పేరెంట్స్ తెచ్చిన ఫుడ్ కారణమా..!?

### 24మందికి అస్వస్థత.. 13 మంది ఆస్పత్రికి తరలింపు..

### మణుగూరు బిసి బాలికల గురుకుల పాఠశాలలో ఘటన

### అర్ధరాత్రి జరిగినా.. అనారోగ్యం సాకుతో అడ్రస్‌లేని ప్రిన్సిపాల్..

### ఘటనపై స్పందించని వైనం.. నిస్సహాయ స్థితిలో స్టూడెంట్స్

### ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే పాయం, మాజీ ఎమ్మెల్యే రేగా

### ఇప్పటికైనా గురుకులాలపై కొత్త కలెక్టర్ ఫోకస్ పెట్టేనా.?



**కొత్తగూడెం, మార్చి09(నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో ఉన్న బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ అనుమానంతో విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి స్థానికులు, విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం కావడంతో పాఠశాలకు విద్యార్థునులను చూసేందుకు తల్లిదండ్రులు వచ్చారు. వారి వెంట చికెన్ బిర్యానీలు, చెరుకు రసం, ఫిష్ ఫ్రై వంటివి తీసుకురావడం వల్లే ఈ ఘటన జరిగిందని కొందరు చెబుతుండగా, గురుకుల పాఠశాలలో చెడిపోయిన మటన్ వండడం వల్లే ఈ ఘటన జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలలో మొత్తం 24 మంది విద్యార్థినులు అనారోగ్యానికి గురవగా, వారిలో 13 మందిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించినట్టు సమాచారం. ఆదివారం అర్ధరాత్రి సమయంలో ముగ్గురు విద్యార్థినులకు కడుపునొప్పి, వాంతులు కావడంతో సహ విద్యార్థులు, సిబ్బంది ట్యాబ్లెట్లు ఇచ్చారు. అనంతరం సోమవారం మరికొంత మందికి ఇదే విధంగా కావడంతో వారిలో ముగ్గురికి పరిస్థితి విషమంగా మారడంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మరో 9 మందిని కూడా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**ఘటనపై అనేక అనుమానాలు..**

విద్యార్థినులు అస్వస్థతకు గురవడానికి కారణం ఏమిటన్నదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలో అందించిన మటన్ వంటకమే కారణమా, లేక కొంతమంది పేరెంట్స్ తీసుకొచ్చిన ఆహారం వల్ల సమస్య ఏర్పడిందా అన్నదానిపై స్పష్టత రాలేదు. కాగా మటన్ వండేటప్పుడే వాసన వచ్చిందని, అయినా సదరు మటన్ కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై చెడిపోయినా పట్టించుకోకుండా వండారన్న ఆరోపణలు సైతం వ్యక్తమవుతున్నాయి. అయితే అస్వస్థతకు గురైన వారిలో దాదాపు ఆరుగురు విద్యార్థునుల తల్లిదండ్రులు హాస్టల్‌కు ఆదివారం రాలేదు. వారు సైతం అనారోగ్యానికి గురికావడంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ఆదివారం అర్ధరాత్రి విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కాగా, వారికి అందుబాటులో ఉండి చికిత్స అందించే వారు లేక నానా అవస్థలు పడ్డారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సోమవారం ఉదయం మరికొంత మందికి సైతం ఫుడ్ పాయిజన్ కావడంతో సిబ్బంది ఆస్పత్రికి తరలించినటుట్ట సమాచారం. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

**అర్ధరాత్రి జరిగినా..**
**అనారోగ్యం సాకుతో అడ్రస్‌లేని ప్రిన్సిపాల్..**

అనారోగ్యం బాగాలేక సెలవుపై వెళ్లిన ప్రిన్సిపాల్ ఘటన జరిగిన తర్వాత కూడా కనీసం స్పందించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెలవుపై వెళ్లిన ప్రిన్సిపాల్‌ను ఫుడ్ పాయిజన్ ఘటన విషయంలో తెలుసుకున్న ఉన్నతాధికారులు ఆమె సెలవు రద్దు చేయగా, వెంటనే స్పందించాల్సిన ప్రిన్సిపాల్ ఆదివారం అర్ధరాత్రి ఘటన జరిగితే సోమవారం సాయంత్రం 5 గంటలకు పాఠశాలకు వచ్చారని, వచ్చినా కనీసం పిల్లల్ని సైతం చూసేందుకు రాలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ పనిచేసే సిబ్బంది సైతం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వారికి అందించే భోజన విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వంటి ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

**గురుకులాలపై కొత్త కలెక్టర్ ఫోకస్ పెట్టేనా.?**

ఈ ఘటన నేపథ్యంలో గురుకుల పాఠశాలల నిర్వహణ, ఆహార నాణ్యతపై అధికారులు మరింత దృష్టి సారించాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బిసి గురుకులాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తుండగా, వాటి నిర్వహణ తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం ఇలాంటి ఘటనలకు దారి తీస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీటి నిర్వహణపై అటు ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోకపోవడం, ఆంక్షల పేరుతో లోపల జరిగే అక్రమాలు బయటకు పొక్కకుండా కొందరు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సైతం లేకపోలేదు. మణుగూరులో జరిగిన ఘటనపై ఉన్నతాధికారుల చర్యలు తీసుకుంటారా..? జిల్లాకు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ గురుకుల పాఠశాలల పరిస్థితిపై ప్రత్యేకంగా ఫోకస్ పెడతారా అన్నది చూడాల్సి ఉంది.

## నెల రోజులపాటు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**భీమదేవరపల్లి, మార్చి 9 (నినాదం):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణకు నెల రోజులపాటు టీకాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ మాలతి తెలిపారు.మార్చి 11 నుండి ఏప్రిల్ 10 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు ఉచితంగా టీకాలు వేయబడతాయని పేర్కొన్నారు. నాలుగు నెలలు దాటిన గేదెలు, ఆవులు, దూడలు మరియు లేగలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించనున్నట్లు తెలిపారు.పశువులను గాలికుంటు వ్యాధి నుండి రక్షించేందుకు ఈ టీకాలు ఎంతో ఉపయోగకరమని, పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ మాలతి ఒక ప్రకటనలో కోరారు.

## ఈ నెల 12న స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశం కోసం ఎంపికలు

**కమలాపూర్ మార్చి 9 (నినాదం)**

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ప్రారంభించిన 4 వతరగతిలో క్రీడా పాఠశాల ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నటు వంటి, మండలంలోనివిద్యార్థులకు కమలా పూర్ మండల స్థాయిలో స్పోర్ట్స్ స్కూల్ నకుసెలక్షన్స్ ఎంపిక పోటీలు ఈ నెల 12న కమలాపూర్ ఎం జె పి బాలుర పాఠశాలనందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనబోయే విద్యార్థులుతగిన ధ్రువీకరణ పత్రాలతో అదే రోజు ఉదయం 9 గంటలకు ఎం జె పి పాఠశాల యందుహాజరు కావాలని మండల విద్యాశాఖాధికారి కె శ్రీధర్ సోమవారం ఒక ప్రకటలో తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పనుల్లో వేగం పెంచాలి: కలెక్టర్ కె.హరిత

**కాగజ్ నగర్ మార్చి 9 నినాదం**



నిరుపేదల సంక్షేమంలో భాగంగా రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం బోరిగాం గ్రామంలో నిర్మిస్తున్న రెండు పడక గదల ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడకగదుల నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పూర్తి అయిన ఇండ్లలో విద్యుత్ సౌకర్యం, చిన్న పనులు, వీధి దీపాలు, త్రాగునీరు, మురుగు కాలువలు, అంతర్గత రహదారుల పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మొత్తం మంజూరైన 480 ఇండ్లకు 192 ఇండ్లు బేస్మెంట్ దశలో ఉండటానికి గల కారణాలను గృహ నిర్మాణ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన 288 ఇండ్లు తుది దశలో ఉన్నందున పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి డి ప్రకాష్ తహసిల్దార్ మధుకర్ మున్సిపల్ కమిషనర్ తిరుపతి గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కౌటాలలో న్యూట్రిషన్ పంపిణీ

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 9 (నినాదం)**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల--4 అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సర్పంచ్ నక్క శంకర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ, విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నపిల్లలకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ చేసి, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా గర్భిణీలు, బాలింతలు, తల్లులు మరియు పిల్లలతో కలిసి పోషకాహార భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్క శంకర్, ఉప సర్పంచ్ డబ్బా గోపాల్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్‌వాడీ టీచర్, హెల్పర్‌తో పాటు గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## పరీక్షల వేళ విద్యార్థులపై ఒత్తిడి వద్దు



### కలెక్టర్ కె హరిత

**కాగజ్‌నగర్ మర్చి 9నినాదం**

కాగజ్‌నగర్: పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలకు సిద్ధం కావాలని అధికారులు సూచించారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ కె హరిత సందర్శించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, వార్షిక పరీక్షల సన్నద్ధతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న సబ్జెక్టు పరమైన సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టాలని ఆదేశించారు.ఆరోగ్యం పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు ప్రస్తుతం ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారుపరీక్షల సమయంలో విద్యార్థులకు సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని అందించాలివంటశాల, తరగతి గదులు మరియు పాఠశాల పరిసరాలను నిత్యం శుభ్రంగా ఉంచాలివిద్యార్థులు చదువుకోవడానికి అనువైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలిఅన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కోటగుట్ట పెద్దమ్మతల్లి ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్‌కు ఆహ్వానాలు





**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లాల్ సాబ్ గూడ పరిసరాలలో ఉన్న చింతల్చెరువు కట్టపై వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి వేడుకలు మార్చి 15 ఆదివారం రోజున ఘనంగా జరుపుటకు స్థానికులు ఆలయ కమిటీ ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోటగుట్ట శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ఉత్సవాలకు హాజరుకావాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాజీ కార్పోరేటర్ బట్ట బాలకృష్ణ కు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమం లో అంజయ్య గౌడ్, లక్ష్మణ్, పర్స శ్రీని వాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

**కమలాపూర్ మార్చి 8 (నినాదం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగాకమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం ఉచిత వైద్య శిబిరము నిర్వహిస్తున్నామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా నాగరాజు ఒకప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు అసంక్రామ్యత వ్యాధుల స్క్రీనింగ్, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం సన్నద్ధత, పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా వరంగల్ ఎంజీఎం ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొంటున్నారని తెలిపారు. ప్రసూతి ఆసుపత్రి నుండి స్త్రీ వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్ ,కంటి వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్లుపాల్గొని సేవలు అందిస్తారన్నారు. అవసరమైన అన్ని వ్యాదుల నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయబడతాయని,ప్రజలు ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని డా నాగరాజు తెలిపారు.



## సేవా కార్యక్రమాలలో అనసూయ చేసిన కృషి మరువలేనిది

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, మార్చి 8(నినాదం):**

సమాజ సేవలో అనసూర్య చేసిన కృషి మరువలేనిదని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. అశ్వారావుపేటలో సేవా కార్యక్రమాలతో విశేష గుర్తింపు పొందిన అమ్మ సేవాసదనం వ్యవస్థాపకురాలు కూరపాటి అనసూయ ఇటీవల అకాలమరణం చెందడం ఎంతో దురదృష్టకరమని అన్నారు. సోమవారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనసూయ జీవితాంతం సేవా భావంతో పనిచేశారని ముఖ్యంగా అవసరంలో ఉన్న అభాగ్యులను చేరదీసి వారికి అన్ని విధాల సహాయం చేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సమాజ సేవలో ఆమె చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని ఆమె చూపిన మార్గాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా అనసూయ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
10 మార్చి 2026




## సాంకేతిక పంట నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

గద్వాల ప్రతినిధి మార్చి 9 (నినాదం)

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని కొంకల గ్రామంలో డిజిటల్ సర్వే ( సాంకేతిక పంట నమోదు)ను జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప పరిశీలించారు. మండలంలోని 9 రెవెన్యూ గ్రామాలలో వాలంటీర్లు డిజిటల్ క్రాప్ట్ సర్వే ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు అలాగే ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు నిర్వహించారు డీలర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఎంఆర్పి రేట్లు మాత్రమే అమ్మాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాధ, వ్యవసాయ విస్తరణ అధికారులు విమల, రామానాయుడు, వాలంటీర్లు శివ పాల్గొన్నారు.




## ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

గద్వాల బ్యూరో మార్చి 9 (నినాదం)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జంసేదు గ్రామంలో ఔజ సెంటర్ లో ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ) ఆధ్వర్యంలో కౌన్సిలర్ లలితమ్మ తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా OMIF మండల కోఆర్డినేటర్ వి అనురాధ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని OMIF సమస్త ద్వారా మహిళలకు డబ్ల్యూ డి సి సెంటర్ ద్వారా కుట్టు మిషన్ నేర్పించారు కొందరు మహిళలకు వ్యాపారం చేయుటకు ఆర్థిక సాయం అందజేశారు మహిళలు కుటుంబం సమాజం దేశ అభివృద్ధిలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు ఒక తల్లి, అక్క, చెల్లి భార్య,ఉద్యోగి,నాయకురాలు అంటే అనేక పాత్రలను మహిళ సమర్థంగా నిర్వహిస్తున్నారు మహిళ శక్తి,ధైర్యం,త్యాగం,ప్రేమకు గౌరవం వాళ్ళని కోరుకుంటున్నాను ఈ అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో పాల్గొన్న వాళ్లు OMIF హెల్త్ వర్కర్స్ WDC టీచర్ స్టూడెంట్స్ జోగిని ఇతర మహిళలు పాల్గొన్నారు

## భూదాన్ భూములపై అసత్య ప్రచారం ఆపాలి!!

### మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు

దమ్మపేట, మార్చి 9(నినాదం):



ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల విషయంలో కొంతమంది నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాత మంత్రి తుమ్మల పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు అన్నారు. ముఖ్యంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేరు ప్రస్తావిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరమని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం వెలుగుమట్ల భూదాన్ భూమి మొత్తం 31.07 ఎకరాలు మాత్రమే ఉందని, కొందరు చెబుతున్నట్లుగా పెద్ద ఎత్తున భూములు మాయమయ్యాయో, ఆక్రమించబడ్డాయో అనే మాటలకు ఎలాంటి ఆధారాలు లేవని అయన తెలిపారు. 1955 సంవత్సరంలో భూదాన్ భూములు సేకరించబడి పేదలకు పంపిణీ చేయబడ్డాయి. అప్పటి నుండి ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాల ప్రకారం భూమి పరిమాణం 31.07 ఎకరాలుగానే నమోదు అయింది. కానీ ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం నిజాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన తుమ్మల నాగేశ్వరరావుపై ఆరోపణలు చేయాలంటే ముందుగా పక్కా ఆధారాలు ఉండాలని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అంటే ప్రజలను మభ్యపెట్టడమేనని పేర్కొన్నారు. భూదాన్ భూముల విషయంలో నిజాలు బయటకు వస్తున్న ఈ సమయంలో కొందరు తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. వెలుగుమట్ల భూదాన్ భూమి 31.07 ఎకరాలు మాత్రమే రికార్డుల్లో స్పష్టంగా ఉందని ఆయన తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా గొప్ప నాయకుడిపై ఆరోపణలు చేయడం మానేసి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు కోరారు

## 14 సంవత్సరాలు పైన ఉన్న ఆడపిల్లలకు హెచ్ పి వి ఇంజక్షన్ చేయించండి

### మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన కోన ధని కుమార్

మధిర, మార్చి 9 (నినాదం):



మధిరలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత మరియు వైస్ చైర్మన్ కోన ధని కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు ఆదేశాల మేరకు పాఠశాల యందు యుక్త వయసు కలిగిన ఆడపిల్లలకు హ్యూమన్ షాపులో మా వైరస్ (హెచ్ పి వి) అనగా గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ కోసం అందించే వ్యాక్సిన్ 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలు లోపు ఆడపిల్లలకు వేయించ గలరని , ఇవి ప్రతి ప్రభుత్వ హాస్పిటల్లో ఉచితంగా ఇస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రమణా నాయక్ మరియు ఇతర వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని మహిళ మృతి

మిర్యాలగూడ మార్చి 9(నినాదం):-



మిర్యాలగూడ ఆర్టీసి బస్ స్టేషన్లో సోమవారం మహిళ ప్రయాణికులుపై బస్సు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మరణించింది సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు దేవరకొండ ప్లాట్ ఫామ్ వద్దకు వస్తు దానవత్ విజయ(41)ను ఢీ కొనడంతో అక్కడికక్కడే మరణించారు. మృతదేహన్ని పోస్టు మార్టమ్ నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి గ్రామం జాటావత్ తండాకు చెందినది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషితో

# పెంబి ప్రగతి సాధ్యం: జిల్లా కలెక్టర్

### నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### పెంబి బ్లాకు ప్రగతిపై సెమినార్ వేదికగా ప్రసంగం

నిర్మల్ ప్రతినిధి, మార్చి 09.(నినాదం):




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా, సోమవారం జరిగిన నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో జిల్లా కలెక్టర్ అభిలాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకు కార్యక్రమం కింద పెంబి మండలంలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, తదితర మౌలిక సదుపాయాల కల్పనలో చేసిన కృషి, తద్వారా సాధించిన ప్రగతి వివరాలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెంబి అభివృద్ధిలో ఎదురైన సవాళ్లు, చేపట్టి చర్యలు సెమినార్ లో వెల్లడించారు.ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, మహిళలు, గర్భిణుల్లో రక్తహీనత, పోషకాహార లోపాల నివారణ, రోగాల నిర్ధారణ, నివారణ, భూసార పరీక్షల నిర్వహణ, అక్షరాస్యత, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపు, మౌళిక సదుపాయాల మెరుగు, తదితర అంశాల్లో అద్భుత ప్రగతి సాధించినట్లు కలెక్టర్ వివరించారు. స్థానిక ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషివల్ల పెంబి బ్లాకు ఆస్పిరేషన్ నుంచి ఇన్సిరేషన్ గా పయనించిందని సంతోషం వ్యక్తం చేశారు.కాగా పెంబి బ్లాకులో చేపట్టిన కార్యక్రమాలకు గాను, నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ కు నిర్మల్ జిల్లా ఎంపికయ్యింది. తెలంగాణ నుంచి కేవలం రెండు జిల్లాలు మాత్రమే ఎంపికవ్వడం మన జిల్లాకు గర్వకారణం. పెంబి బ్లాకు విజయ ఖ్యాతి మరోసారి చాటిచెప్పేందుకు ఈ నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ వేదికయ్యింది. పెంబి బ్లాక్ అభివృద్ధిలో పాలుపంచుకున్న అధికారులకు, ప్రజలకు మరొకసారి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## పెట్రోల్ బంకులు వే బ్రిడ్జిల తనిఖీలు

మహాదేవపూర్ మార్చి 9, (నినాదం):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని వే బ్రిడ్జిలను పెట్రోల్ బంక్ లలో తూనికలు-కొలతల అధికారి శ్రీలత సోమవారం తనిఖీ చేశారు. వే బ్రిడ్జిల పనితీరు పెట్రోల్ బంకుల్లో ఇంధన కొలతలు ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. అనంతరం ధ్రువీకరణ సర్టిఫికెట్లు జారీ చేశారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

కమలాపూర్ మార్చి 9 (నినాదం న్యూస్)



పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమేఇలాంటి ఉచిత వైద్య శిబిరాల లక్ష్యం అని హనుమకొండ జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డా ప్రదీప్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదికకార్యక్రమంలో భాగంగా సోమవారం కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వరంగల్ ఎం.జి.ఎం ఆసుపత్రి స్పెషలిస్ట్ వైద్యుల చే ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ శిబిరంలో 170 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్, కాంగ్రెస్ నాయకులు బాలసాని రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నాగరాజు, ఎం జి ఎం ప్రత్యేక వైద్య నిపుణులు,స్టాఫ్ నర్సులు, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏ ఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## నాలా పూడిత పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్

అల్వాల్, మార్చి 9( నినాదం)

వర్షాకాలంలో ఇబ్బందులు కాకుండా నాలాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు.అల్వాల్ లక్ష్మీ కళా మందిర్ దగ్గర బహిరంగ ప్రదేశాలలో ఉన్న చెత్తాచెదారం తొలగించాలని డీసెల్టింగ్ పూడికతీత పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, లతో కలిసి కాలనీలో పర్యటించారు

## గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ప్రభుత్వ పథకాలపై శిక్షణ



వలిగొండ, మార్చి 09 (నినాదం):

పంచాయతీ ఎన్నికలలో నూతన గ్రామపంచాయతీకు వార్డు సభ్యులుగా ఎన్నికైన పంచాయతీ పాలక మండలి సభ్యులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని మండల పంచాయతీ అధికారులు నిర్వహించారు. వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి జగన్నాధరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలు, పంచాయతీ పాలక మండలి విధులు, నిధులపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 330 మంది వార్డు సభ్యులను 3 గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూప్ సభ్యులకు 5 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి గ్రూపులోని వార్డు సభ్యులకు 13వ తేదీ వరకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, పంచాయతీ అధికారి హేమలత వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదానం-మహాదానం.. సీనియర్ న్యాయవాది ఏ.జి.పి,కౌన్సిలర్

### ముఖ్య అతిథిగా జిల్లా కోర్టు న్యాయమూర్తి సునీత కుంచాల

పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 09(నినాదం)



జిల్లా కోర్టు ఆవరణలోపెద్దపల్లి జిల్లా జడ్జ్ సునీత కుంచాల మేడం నిర్ణయం మేరకు ప్రతి సోమవారము నిర్వహించే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కోర్టు ఆవరణలో అన్నదాన చేయడం జరిగింది.అన్నదాన కార్యక్రమంలో భాగంగా సీనియర్ న్యాయవాది ఏ.జి.పి, పెద్దపల్లి మున్సిపల్ 22 వ వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప,రాజన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏ.జి.పి.,ఉప్పు రాజన్న మాట్లాడుతూ, ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపల్లి జిల్లా కోర్టు జడ్జ్ కుంచాల సునీత హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ,అన్నం పరబ్రహ్మ స్వరూపం,ఏది లోపించినా బ్రతకగలం.కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం.దానాలన్నింటిలోకి అన్నప్రసాద దానం చాలా గొప్పది అన్నారు.ఆకలితో ఉన్నవాడికి పట్టెడంత అన్నం పెడితే వచ్చే పుణ్యం ఎన్ని యజ్ఞాలు చేసినరాదనీ మన పూర్వీకులు,పెద్దలు చెప్పేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అంతేకాకుండా ఆనాడు తెలుగు జాతి ప్రజల ఆరాధ్య దైవం మైన దివంగత నందమూరి తారక రామారావు అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే,ప్రజలందరికీ ఆకలి బాధ ఉ ండకూడదనే రూ,1యికి కిలో బియ్యం వంటి గొప్ప మహోన్నతమైన పథకాన్ని ప్రవేశపెట్టి చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అదేవిధంగా మనందరం అటువంటి మహానుబావుడి అడుగుజాడల్లో నడుస్తూ,వారి స్ఫూర్తితో సేవా దృక్పథంతో మెలగాలన్నారు. అనంతరం 300 మందికి అన్నదానం చేశారు.అన్ని దానాలలో కెల్లా మహా అన్నదాన కార్యక్రమం అత్యంత శ్రేష్టమైనదని,ఇటువంటి మంచి కార్యక్రమంలో మాకు,మా కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించినందుకు జిల్లా జడ్జ్ సునీత కుంచాల,న్యాయవాదులకు,కోర్టు సిబ్బందికి,ప్రజలందరికీ మా అందరి తరపున పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కల్వర్టుకు కారు ఢీకొని వ్యక్తి మృతి

కోదాడ,మార్చి 9(నినాదం):





అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామ శివారులోని జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన షేక్ మౌలానా (45) తన స్నేహితులు అల్లి నరేష్, కొత్తపల్లి అశోక్‌లతో కలిసి క్రెటా కారు లో జగ్గయ్యపేటలో జరిగిన ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు నడుపుతున్న అశోక్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో వాహనం అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొట్టింది. ప్రమాదంలో ముగ్గురూ గాయపడగా వారిని నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మౌలానా తీవ్ర గాయాలతో మృతి చెందాడు. అశోక్, నరేష్ చికిత్స పొందుతున్నారు. మృతుడి అక్క షేక్ హుస్సేన్ బి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.




## వంగర గురుకులంలో టెన్త్ విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్

భీమదేవరపల్లి, మార్చి 9 (నినాదం):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం టెన్త్ తరగతి బోర్డు పరీక్షలు రాయనున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. పరీక్షల సమయంలో కలిగే ఒత్తిడిని జయించి, ధైర్యంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ నిపుణులు, వెలుదండి రవి ఆనంద్ ప్రసంగిస్తూ విద్యార్థులు లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అలాగే యోగిత రానా ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు.ఆచార్య రవి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా అధిగమించాలో, సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో పలు చిట్కాలను వివరించారు. చదువుతో పాటు మానసిక ధైర్యం కూడా అవసరమని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం

భీమదేవరపల్లి, మార్చి 9 (నినాదం):

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమ కొండ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) ఆదేశాల మేరకు మార్చి 11, 2026 బుధవారం ఉదయం 10 గంటలకు ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ఈ శిబిరంలో హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి (జీఎంహెచ్) మరియు ఎంజీఎం ఆసుపత్రి వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు. మొత్తం ఆరు విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు ఈ శిబిరంలో సేవలు అందిస్తారు.జనరల్ మెడిసిన్, కంటి విభాగం, దంత వైద్యం, ఎముకల వైద్యం, మహిళా వ్యాధులు, బాలల వైద్య విభాగాలకు చెందిన నిపుణులు రోగులను పరీక్షించి అవసరమైన చికిత్స అందించనున్నారు. ప్రజలు ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న కోరారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

కోదాడ,మార్చి 9 ( నినాదం):

అనంతగిరి మండలం చనుపల్లి గ్రామ శివారులోని పాలేరు వాగు నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను అధికారులు పట్టుకున్నారు. నెలకొండపల్లి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక కోటయ్య (తండ్రి వెంకన్న)కు చెందిన ట్రాక్టర్ తో ఇసుకను తరలిస్తున్న సమయంలో పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.



## చంద్రవెల్లిలో వైభవంగా విగ్రహాల పునః ప్రతిష్టాపన మహా కార్యక్రమం

### నందీశ్వరుడు, అభయాంజనేయ విగ్రహాల ప్రతిష్టాపన

మల్హర్, మార్చి 09 (నినాదం):

భూపాలపల్లి - పెద్దపల్లి జిల్లాల సరిహద్దుల్లోని తాడిచెర్ల ఖమ్మంపల్లి గ్రామాల మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ చంద్రవెల్లి శివాలయంలో సోమవారం ఆలయ చైర్మన్ ఇందారపు లక్ష్మి, వైస్ చైర్మన్ చిలుక రాధిక ల ఆధ్వర్యంలో నందీశ్వరుని విగ్రహాల పునఃప్రతిష్టాపన, అభయాంజనేయ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రతిష్టాపన మహోత్సవం వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి, విశ్వేశ్వర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి, గ్రామ దేవతల విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్త పూజలు యంత్ర ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ, పూర్ణాహుతి, అభిషేకాలు వంటి కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. పురాతన కాకతీయుల కాలం నాటి ఆలయంలో భక్తుల శివనామ స్మరణ, శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు, తాడిచెర్ల, ఖమ్మంపల్లి, మంథని, ముత్తారం, ఓడేడ్, పెద్దపల్లి, గోదావరిఖని తదితర గ్రామాలు పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చల్లని త్రాగు నీరు, పులిహోర ప్యాకెట్లు, పండ్లు, స్వీట్లను అలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు.

# గట్టు బ్లాక్‌ను సమగ్రంగా అభివృద్ధి పరచడమే ధ్యేయం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





**గద్వాల బ్యూరో మార్చి 9( నినాదం)**

గట్టు బ్లాక్ ను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా జోగులాంబ గద్వాల జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఏ వన్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో రీజినల్ బెస్ట్ ప్రాక్టీస్ సెమినార్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికైన గట్టు మండలంలో విద్యా రంగంలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను సెమినార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గట్టు మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండేదని, విద్యా ప్రమాణాల లోపం వంటి సవాళ్లను జిల్లా పరిపాలన యంత్రాంగం గుర్తించి, వాటిని అధిగమించేందుకు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు తీసుకుంటున్న పలు వినూత్న కార్యక్రమాలను సెమినార్‌లో ప్రస్తావించారు. విద్యా రంగంలో చేపట్టిన చర్యలలో భాగంగా విద్యా వాలంటీర్ల నియామకం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, విద్యార్థుల కోసం ప్రేరణాత్మక, అవగాహన కార్యక్రమాలు, తల్లిదండ్రులతో నిరంతర సమన్వయం సమావేశాలు, బడి మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్చేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు, అలాగే విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం కూడా పోషకాహారం అందించడం వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ చర్యల ఫలితంగా గట్టు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడమే కాక పరీక్షలలో మంచి ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. గట్టు మండలంలో రెండేళ్ల కిందట పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు 76 శాతం ఉండగా ప్రస్తుతం 10 శాతం ఫలితాలు అదనంగా సాధిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో 95 శాతానికి పైగా ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మరియు స్థానిక ప్రజాప్రతినిధుల సమిష్టి కృషి ఫలితంగా ఈ విజయాన్ని సాధించగలిగినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిపాలన యంత్రాంగం గట్టు బ్లాక్లో చేపట్టిన ఉత్తమ కార్యాచరణను అభినందిస్తూ నీతి అయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు మెమెంటో అందజేశారు. అనంతరం నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్ మాట్లాడుతూ గట్టు బ్లాక్ ను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి జోగులాంబ గద్వాల జిల్లా పరిపాలన యంత్రాంగం తీసుకుంటున్న సమగ్ర చర్యలు ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. సెమినార్ లో పాల్గొన్న ఆరు రాష్ట్రాల బృందాల నుంచి విద్యారంగంలో ఐదు రాష్ట్రాల ప్రతినిధులు ఉత్తమ ప్రదర్శన కనబరచగా అందులో తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా కు చెందిన గట్టు బ్లాక్ కూడా ఉండడం గర్వకారణమని కొనియాడారు. అనంతరం దక్షిణ జోన్‌కు చెందిన పలు రాష్ట్రాల అధికారులు పాల్గొని తమ జిల్లాలలో అమలు చేస్తున్న ఉత్తమ కార్యాచరణలను పరస్పరం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నీతి అయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్, డిప్యూటీ సెక్రెటరీ గౌరవ్ కటీయార్, ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ అనంత్ శేఖర్, వివిధ రాష్ట్రాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

### అల్ఫోర్స్ భగత్ నగర్ స్కూల్లో ఘనంగా

# కళాకృతి వార్షికోత్సవ వేడుకలు

**విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అవసరం ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం**



**కరీంనగర్, మార్చి 9(నినాదం )**

అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాల భగత్ నగర్ శాఖ ఆధ్వర్యంలో కళాకృతి పేరుతో వార్షికోత్సవ వేడుకలు వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.వేడుకలకు ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక, వినోదాత్మక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రతిభను మెరుగుపరుచుకుని సమాజంలో గుర్తింపు పొందగలరని తెలిపారు. క్రమశిక్షణ విజయానికి కీలకమని, దానిని అలవాటు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచి చదువుపై దృష్టి సారించేలా మార్గనిర్దేశం చేయాలని అన్నారు. డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తరగతి గదిలో బోధించే విషయాలను విశ్లేషణాత్మకంగా అర్థం చేసుకుని పట్టు సాధించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---



# గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

## తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అక్షర మహిళా డిమాండ్

**మణుగూరు మార్చి 9 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో గురుకుల పాఠశాలలో కల్తీ ఆహారం భుజించి నలుగురు విద్యార్థులకు అస్వస్థత గురైన సంఘటనపై తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని రేణుక అక్షరం మహిళా మండలి డిమాండ్ చేసింది. జరిగిన సంఘటనపై పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. గురుకుల పాఠశాలలో కనీస ఆహార నియమ నిబంధనలు పాటించకపోవడం వల్లనే హాస్టల్లో చేసిన కలుషిత ఆహారం వలన విద్యార్థులకు వాంతులు విరోచనాలతో అస్వస్థత గురైనట్లు వారి ఆరోపించారు. దీనికి పూర్తి బాధ్యత పాఠశాల యాజమాన్యమే వహించాలని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదివారం రోజు పిల్లలకు నాసిరకం కలుషిద్ధమైన మాంసాహార పదార్థాలు బుజించడం వలన 24 మందికి ఫుడ్ పాయిజన్ అయిందని, ఇందులో నలుగురు పరిస్థితి విషమించడంతో హుటా హుటానా ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు వారు పేర్కొన్నారు. మిగతా విద్యార్థులకు కూడా స్వల్పంగా స్వస్థత గురైన పాఠశాల యాజమాన్యం విషయాన్ని రహస్యంగా దాచిపెట్టి బయటికి వెల్లడించడం లేదని వారు ఆరోపించారు. ఇందుకు బాధ్యులైనవాళ్ల మీద విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలకి ఆదివారం మాంసాహార పదార్థాలు తీసుకువచ్చిన కాంట్రాక్టర్ పై వెంటనే జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ మాజీ నాయకులు గురజాల గోపి ప్రభుత్వం వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వారికి పండ్లు పంపిణీ చేసి అన్ని విధాల ఆదుకుంటానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. సమావేశంలో మహిళా మండల అధ్యక్షురాలు పూనంసరోజ, కోరి శ్యామల, కన్నాపురం శైలజ, కన్నాపురం వసంత, సౌజన్య డాకూరి, లక్కీ శెట్టి హేమలత రెడ్డి బోయిన రేణుక తదితరులు పాల్గొన్నారు.

---

# శుభ్రత కార్యక్రమంలో చీపురు పట్టిన కలెక్టర్

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.. నాగర్ కర్నూల్ కలెకర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ మార్చి 9 (నినాదం)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిశుభ్రత–పరిశుద్ధ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదాం రమేష్ లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ స్వయంగా చీపురు పట్టి పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగిస్తూ శుభ్రత పనులు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందుతాయని పాఠశాల ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ పర్యావరణ పరిరక్షణపై చైతన్యం తీసుకురావాలని చెప్పారు.పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బంది తరచుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండటం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని తెలిపారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించిన కలెక్టర్, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిధుల ద్వారా ఈ కిచెన్ షెడ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయడానికి అవసరమైన అనుమతులు అందించాలని డీఆర్డీఓకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు ఈ కిచెన్ షెడ్ త్వరగా పూర్తి కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---



### 5కే రన్ ప్రారంభించిన

# మున్సిపల్ చైర్ పర్సన్

**గద్వాల ప్రతినిధి మార్చి 9 (నినాదం)**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి 5కే రన్ ప్రారంభించారు ఈ 5కే రన్ స్థానిక వైయస్సార్ చౌరస్తా (పాత బస్టాండ్) నుండి గద్వాల్ పట్టణ పుర ప్రముఖ వీధుల గూండ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గద్వాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు పట్టణ ప్రజలు ప్రతిరోజు చెత్త సేకరణకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరు చేసి అందజేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్లపై పడేయకూడదని అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. యువత చెడు వ్యసనాలకు గురికాకుండా ప్రతిరోజు శారీరక వ్యాయామం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ , డివైయస్ఓ కృష్ణ, మున్సిపల్ సిబ్బంది, వివిధ పాఠశాల కళాశాలల క్రీడాకారులు, క్రీడా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---



### ప్రజావాణి కార్యక్రమంతో

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం

## జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల బ్యూరో మార్చి 9 ( నినాదం)**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 96 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

---

# విలాసాగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## మీ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోండి పదివేల బహుమతి పొందండి

## వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్...

**జమ్మికుంట, మార్చి 9 (నినాదం)**



జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో సోమవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన గ్రామ పాలకవర్గం. గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్(శ్రీధర్) ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ మహిళ అధికారులకు మహిళా వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో పురుషుడితో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇది మంచి పరిణామం అని తెలిపారు. భవిష్యత్తులో మహిళలు మరింత పురోగతి సాధిస్తూ ముందుకు వెళ్లాలని వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి పురుషుడిపై ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంటికి దీపం ఇల్లాలు అని ప్రతి ఇంటిని చెక్క దిద్దేది ఆ ఇల్లాలే అని అలాంటి మహిళలను గౌరవిస్తూ వారికి అండగా నిలబడాలని తెలిపారు. మీ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోండి పదివేల బహుమతి పొందండి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విలాసాగర్ గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ గ్రామస్తులకు చక్కటి ఆఫర్ ఇచ్చారు. మళ్లీ వచ్చే సంవత్సరం మహిళా దినోత్సవం వరకు మీ ఇంటిని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే మొదటి బహుమతి కింద పదివేల రూపాయలు రెండవ బహుమతి కింద ఐదు వేల రూపాయలను తన సొంతంగా అందిస్తానని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అందుకోసం గ్రామ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేయడం జరిగిందని ఆ కమిటీలో పదిమంది సభ్యులు ఉంటారని అందులో ఆశా వర్కర్ ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్ మహిళా సంఘం సిఏ తో పాటు వార్డు సభ్యులు తదితరులు ఉంటారని ఈ సంవత్సర కాలంలో వారు ప్రతి ఇంటిని గమనిస్తూ ఉంటారని వారి నిర్ణయం ప్రకారం ప్రథమ ద్వితీయ బహుమతులు ప్రకటిస్తామని తెలిపారు. ఇది కేవలం బహుమతి కోసమే కాదని దీని ద్వారా ప్రతి ఒక్కరిలో స్వచ్ఛ గ్రామం కోసం అవగాహన పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ విష్ణు ఉప సర్పంచ్ అరెల్లి దివ్యభాస్కర్ వార్డు సభ్యులు మోరే మధుకర్ బొంగోని గణేష్ వేల్పుల లక్ష్మి గరిగంటి లింగమూర్తి వేల్పుల లక్ష్మి రాచపల్లి శైలజ ఉండాడి ప్రసూన రాచపల్లి రంజిత్ అరెల్లి గణేష్ రాచపల్లి శైలజ రాజకుమార్ అంగన్వాడీ టీచర్ రాచపల్లి మనోహర సుధాకర్ ఏఎన్ఎం సౌందర్య ఆశా వర్కర్ రాచపల్లి మంజుల మహిళా సంఘం సిఏ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

---

### బీసీల హక్కుల కోసం

# రాజేంద్రనగర్ తహశీల్దార్‌కు మెమోరాండం

## చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్

**రాజేంద్రనగర్, మార్చి 9( నినాదం):**



బీసీల హక్కుల సాధన కోసం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయం వద్ద బీసీ సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో రాములు కు తమ డిమాండ్లతో కూడిన మెమోరాండంను అందజేశారు. రాజేంద్రనగర్ మండల బీసీ సంఘం ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యక్షుడు జే. సదానంద గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల అనుసరిస్తున్న వివక్షను వీడాలని డిమాండ్ చేశారు.చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బీసీలకు 50 శాతం కోటా కేటాయించాలి. కేంద్ర ప్రభుత్వంలో బీసీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జె. విజయ ఆనంద్ గౌడ్, మండల కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, బీసీ నాయకులు శ్రీరామ్, మధు, పుష్ప, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

---



# నాగేశ్వరరావు కుమారుడు రిసెప్షన్ కి హాజరైన ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్

**మధిర, మార్చి 9 (నినాదం):**

సోమవారం రోజు మల్లారం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు గారి కుమారుడు రిసెప్షన్ కి జగ్గయ్యపేట ఫంక్షన్ హాల్ లో మాజీ జడ్పీ చైర్మన్ మధిర ఇంచార్జ్ లింగాల కమల్ రాజు మరియు ముదిగొండ మండల నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల అధ్యక్షులు వాచపల్లి లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు కోట్ల ప్రసాద్, కోడె బాబు, జిల్లా నాయకులు బంక మల్లయ్య, కోటి అనంత రాములు, మాజీ సర్పంచ్ పచ్చ సీతారామయ్య, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ పోటు ప్రసాద్, వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

---



# ఉర్దూ ఉపాధ్యాయులకు సన్మానం

**మిర్యాలగూడ మార్చి 9 (నినాదం ):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణం లోని ఇస్లాంపుర ఉర్దూ మీడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని మహిళా ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వడ్డే రాజు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం మన కర్తవ్యం అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ముందు ముందు ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను, సిబ్బందిని ప్రధానోపాధ్యాయుడు వడ్డే రాజు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఏ డబ్ల్యూ ఎస్ రాబియా, అయూబ్ ఖాన్ , సయ్యద్ బాబా, ఖాజా, సోమేశ్వర రావు, పీఈటి అష్రఫ్ అహ్మద్, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


---

# మతిస్థిమితం లేని వ్యక్తికి అండగా నిలిచిన పోలీసులు

## మానవత్వం చాటిన మోర్తాడ్ మండల పోలీసులు...

**ఆర్మూర్, మార్చి 9 (నినాదం):**





పోలీసులు అంటే కేవలం శాంతిభద్రతల పరిరక్షణే కాదు, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనూ ముందుంటారని మోర్తాడ్ మండల పోలీసులు నిరూపించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం ఒక మతిస్థిమితం లేని వ్యక్తి పట్ల పోలీసులు చూపిన ప్రత్యేక పోలీసులు చూపిన మానవత్వం స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.తిమ్మాపూర్ గ్రామంలోని వివేకానంద సర్కిల్ సమీపంలో మతిస్థిమితం లేని ఒక వ్యక్తి నిస్సహాయ స్థితిలో పడి ఉండటాన్ని, స్థానిక సర్పంచ్ పుప్పాల నరేష్ గమనించారు. వెంటనే ఆయన మోర్తాడ్ ఎస్.ఐ. రాముకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఎస్.ఐ. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలీస్ సిబ్బందిని ఘటనా స్థలానికి పంపించారు. పోలీస్ వాహనంలో ఆ వ్యక్తిని ఎక్కించి, మోర్తాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆ వ్యక్తికి చికిత్స అందుతోంది."ఇంకా మానవత్వం బ్రతికే ఉందని చెప్పడానికి ఇలాంటి సంఘటనలే నిదర్శనం. ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోవడానికి తక్షణమే స్పందించిన పోలీసులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. సమయానికి స్పందించి ఒక అనాథకు అండగా నిలిచిన ఎస్ఐ రామును, పోలీస్ సిబ్బందిని, సమాచారం అందించిన సర్పంచ్ నరేష్‌ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఖాకీ డ్రెస్సులో ఉన్న కరుణాహృదయులంటూ సోషల్ మీడియాలో కూడా పోలీసుల పనితీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

మంగళవారం, తెలంగాణ
10 మార్చి 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు**

**ప్రజావాణికి 41 పిర్యాదులు**



**సంగారెడ్డి, బ్యూరో, మార్చి 9 (నినాదం):** ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులే హాజరుకావాలని, సమయపాలన పాటించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (ఇన్‌చార్జ్) పాండు అన్నారు.జిల్లాఅధికారులు హాజరుకాకుండా, వారి సహాయకులు హాజరవుతున్న విషయం గమనించామని, ఇకపై అలాంటి పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేసారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రివేన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 పిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి దూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తారని, వారి సమస్యలను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడమే కాకుండా, తగిన పరిష్కార మార్గాలను కూడా చూపించాలని సూచించారు. ప్రజా సమస్యల పై ఆయా శాఖల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి , నారాయణ్ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , ఆర్డీఓలు ,వివిధ శాఖల జిల్లా అధికారులు ,ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**చేవెళ్ళ మర్చి 09( నినాదం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్‌జీటీ యూనియన్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్‌జీటీ చేవెళ్ల మండల అధ్యక్షురాలు అనసూయ మాట్లాడుతూ మహిళా సాధికారత, హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన పెరగాలని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు కృషి, పట్టుదలతో వివిధ రంగాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రధాన కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ కుటుంబంతో పాటు దేశ భవిష్యత్తు నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్‌జీటీ యూనియన్ అధ్యక్షుడు బి. గణేష్, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు లాలయ్య, సీనియర్ మహిళా ఉపాధ్యాయులు శశికళ, కమల, విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటేలో సత్తాచాటిన మైకేల్ పాల్



**పాలేరు, మార్చి 09( నినాదం):** ఏపీలోని పల్నాడు జిల్లా, చిలకలూరిపేట లో జరిగిన ఆల్అండియా స్థాయిలో జరిగిన కరాటే పోటీలో మల్లెబోయిన మైకేల్ పాల్ (9) సత్తా చాటారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు ఎస్ఎఫ్ఎస్ పాఠశాల లో మూడో తరగతి చదువుతున్న మైకేల్ పాల్ కరాటే లో ప్రతిభ కనపరిచారు. చిలకలూరిపేట లో ఆల్ ఇండియా ఓపెన్ పూనాకోషి షోటోకాన్ కరాటే చాంపియన్ షిఫ్ లో సబ్ జూనియర్ బాలుర అండర్ 25 కేజీల కేటగిరి లో రెండో స్థానం ను సాధించాడు. నిర్వహాకులు షీల్డ్, ప్రశంసపత్రం ను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మిక్కిలి జోషెఫ్, విద్యార్ధి తల్లిదండ్రులు మల్లెబోయిన ఉపేందర్-పుష్పలు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## మిలియన్ మార్చ్‌కు అధికసంఖ్యలో తరలిరావాలి

**ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు**



**పాలేరు, మార్చి 09( నినాదం):** తెలంగాణ అమరువీరుల ను స్మరించుకునేందుకు మంగళవారం హైద్రాబాద్ లో తలపెట్టిన చలో గన్పార్క్ ను విజయవంతం చేయాలని ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం గ్రేట్ మిలియన్ మార్చ్ డే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మిలియన్ మార్చ్ లో గ్రామా గ్రామానా పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. గ్రేట్ మిలియన్ మార్చ్ డే విజయవంతం. చేసి తెలంగాణ అమరవీరుల ను స్మరించకుందామని పేర్కొన్నారు. తెలంగాణ హక్కుల దినంగా పాటించేందుకు ప్రతీ ఉద్యమకారులు అమరువీరుల స్థూపం వద్ద కు తరలిరావాలని కోరారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ నాయకులు తీగ రాములు, మందడి వెంకటేశ్వరరావు, జీ.అంజి, ఎస్.యాకయ్య, కె.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని రక్షించుకునేందుకు ఊరూర ఉద్యమం

**ఉపాధి కూలీల పొట్ట కొట్టే వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాల్సిందే**

**ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బీజేపీ కుట్ర**

**ఇప్పటికే ఉపాధి హామీ కి కుంటిసాకులు చెప్తూ నిధుల్లో కోతలు విధిస్తున్నారు**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు**

**చౌటకూరు మండలం లింగంపల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీల సమస్యలపై పర్యటన**



**సంగారెడ్డి బ్యూరో, మార్చి 9 (నినాదం):** ఉపాధిహామీ పథకాన్ని రక్షించుకునేందుకు ఊరూర ఉద్యమం చేపడతామని, ఉపాధి కూలీల పొట్ట కొట్టే వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాల్సిందేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సోమవారం చౌటకూరు మండలం లింగంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను, కూలీల్లో వస్తున్న సమస్యలపై పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే ఉపాధి హామీ కుంటిసాకులు చెప్తూ నిధుల్లో కోతలు విధిస్తున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయడంలో భాగంగానే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి రాముడి పేరుతో బిల్లు తీసుకొచ్చిందని విమర్శించారు. ఈ కాలంలో అనేక మంది జాబ్‌కార్డులు తొలగింపు చేశారన్నారు. ఉపాధి పనులకు కూలీలకు చెల్లించే నిధులను ఎవరు చెల్లించాలనే దానిపై స్పష్టత లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ద్వారా గిరిజనులు, దళితులు, బలహీన వర్గాలు, పేద ప్రజలకి లబ్ధి చేకూరుస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. దేశ ప్రజల ఉపాధికి తూట్లు పొడిచి, కోట్లాదిమంది పేద ప్రజల ఉపాధి దెబ్బ తీయడమే బీజేపీ చెబుతున్న దేశభక్తా అని ప్రశ్నించారు. కొత్త చట్టంలో పనికి హామీ లేకపో వడంతోపాటు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధంగా ఉందన్నారు. బ్యాంకులను లూటీ చేస్తున్న దొంగలకు లక్షల కోట్ల రూపాయలు తాయిలాల రూపంలో చెల్లిస్తున్న కేంద్ర ప్రభుత్వం వీరికి చేసిన పనికి ఎందుకు వెంట వెంటనే చెల్లింపులు చేయడం లేదనీ ప్రశ్నించారు. కోట్లాదిమంది ఉపాధి కూలీల పొట్టను కొట్టే విధంగా తెచ్చిన వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. హాజరు, చెల్లింపుల పేరుతో పేదలను ఇబ్బంది పెడుతున్న సాంకేతిక ఆంక్షలను తక్షణమే తొలగించాలన్నారు. ఫోటో క్యాప్చర్ చేయాలనే ఆదేశాలతో కూలీలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద కూలీలకు ద్రోహం చేసినట్లు కాదా? అని ప్రశ్నించారు. పార్లమెంట్ లో హడావిడిగా బిల్లులు ఎందుకు తెస్తున్నారన్నారు. తక్షణమే ప్రజా వ్యతిరేక బిల్లులు ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, జిల్లా కమిటీ సభ్యులు విద్య సాగర్, కృష్ణ, గ్రామ సర్పంచ్ రాజు, సిపిఎం నాయకులు కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి టీకా ప్రారంభం



**పాలేరు, మార్చి 09( నినాదం):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకముగా ప్రవేశపెట్టబడిన మహిళలలోని గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ హెచ్ పివి టీకా కార్యక్రమము సోమవారం నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి శీలం వెంకట్ లక్ష్మి చేతుల మీదగా,ప్రారంభించబడినఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్, నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారి రమేష్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ మంగళ, మండల వైద్యాధికారులు డాక్టర్ సన డాక్టర్ రాజేష్, ఎంపీడీవో ఎర్రయ్య తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ మద్దినేని మహేశ్ చంద్రశేఖర్ ఫార్మసిస్ట్ జోష్ణ , నర్సింగ్ అధికారులు, స్థానిక వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం గురించి వివరిస్తూ ఈ దశలో జనవరి 2011 నుండి ఫిబ్రవరి 2012 మధ్యలో పుట్టినటువంటి ఆడపిల్లలకు వ్యాక్సినేషన్ నిర్వహించడం జరుగుతుందని, దీనిని నిర్దిష్టమైన ప్రణాళికతో అమలుపరచుటకు గాను క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తల ద్వారా స్కూళ్లలో నమోదైన విద్యార్థుల యొక్క వివరాలను సేకరించి ఆన్లైన్లో లో నమోదు చేయడం జరిగినది అందుకు అనుగుణంగా ప్రణాళికా బద్దముగా సామాజిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి యందు వారందరికీ టీకాలను ఇవ్వడం జరుగుతుందని మండల వైద్యాధికారి తెలియజేశారు కనుక ప్రజలందరూ ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని క్యాన్సర్ రహిత సమాజాన్ని ఏర్పరచుటలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# సమాజ పురోగతిలో మహిళల పాత్ర కీలకం

- కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్
- అంగన్వాడీ సిబ్బందికి సన్మానం



**కల్వకుర్తి, మార్చి 9 (నినాదం) :** సమాజ పురోగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రం టీచర్ ఫాతిమా,ఏఎన్ఎం వరలక్ష్మి లను కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ శాలువాలతో సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే కుటుంబం బలపడటమే కాకుండా సమాజం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని,వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్బూల్,బృంగి ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు ఆటో సౌకర్యం

- సామాజిక సేవలో దూసుకపోతున్న రాంబాబు





**పాలేరు మార్చి 09( నినాదం)** నేలకొండపల్లి ఎర్రటి ఎండలో కిలో మీటర్ల దూరం పని కి వెళ్లాల్సి వస్తుంది.మధ్యాహ్నం ఇంటికి వచ్చే సమయంలో భగభగమండే ఎండ ను తట్టుకోలేక ఉపాధి కూలీలు అవస్థలు పడుతున్నారు.వారి బాధలను గుర్తించిన సామాజిక కార్యకర్త కూలీలకు అండగా నిలిచాడు.వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బోదులబండ లో ఉపాధి హామీ పథకం పనులకు కూలీలు దాదాపు రెండు కిలో మీటర్ల దూరం వరకు వెళ్లాల్సి వస్తుంది. ప్రతీ రోజు ఎండకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గమనించిన స్థానిక సామాజిక కార్యకర్త తెలగమళ్ల రాంబాబు ఉపాధి కూలీలకు ఆటో సౌకర్యం కల్పించాలని నిర్ణయించుకున్నాడు అంతే.గ్రామానికి చెందిన ఆటోలను కూలీలను,పని వద్ద కు తీసుకెళ్లటం.పని తరువాత ఇంటికి తీసుకరావటం కోసం ప్రత్యేకంగా ఆటో సౌకర్యం కల్పించారు. ప్రతీ ఆటో కు రూ.200 చొప్పున చెల్లిస్తున్నాడు. సోమవారం రోజు ఆరు ఆటోలను ఏర్పాటు చేసి 60 మంది కూలీలను ఆటోల ద్వారా తరలించాడు. ఉపాధి కూలీలకు ఆటో సౌకర్యం కల్పించిన సామాజిక కార్యకర్త ను గ్రామస్తులు అభినందించారు. గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ తనకంటే ప్రత్యేక స్థానం ను సంపాధించికుంటున్నారు. యువత ను ఐక్యం చేసి సామాజిక కార్యక్రమాలలో స్పీడ్ పెంచారు. డ్రగ్స్ రహిత,సమాజం కోసం అవగాహన సదస్సలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడారు.ఉపాధి కూలీల ఇబ్బందిని స్వయంగా చూశా. ఎండలో వస్తున్న సమయంలో వారిని చూసి బాధ అనిపించింది. ఎంత ఇబ్బందైనా సరే.వారికి ఉపాధి పనులు అయ్యే వరకు ఆటో సౌకర్యం కల్పిస్తానని పేర్కోన్నారు. తన గ్రామస్తులకు సహాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...

- డాక్టర్స్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన శ్రీ గంగ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య



**మల్కాజిగిరి, మార్చి 9 (నినాదం):** ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాలమల్లయ్య, ట్రస్టు అడ్వైజర్ సీర్ల అనిల్ కలిసి పట్టణ ఆరోగ్య కేంద్రం యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీ ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్లు, డాక్టర్ సుష్మా, డాక్టర్ మాధవి, డాక్టర్ సృజన సిబ్బందిని శాలువాలతో సత్కరించి, బొకేలు అందజేషి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిర్రు బాల మల్లయ్య మాట్లాడుతూ ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలను కాపాడుతూ మంచి మందులు ఇచ్చి చక్కటి వైద్యం అందిస్తూ, ఎంతో మందికి వైద్యం అందిస్తున్న డాక్టర్స్ ను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది రాములు, సీఎచ్ఓ సంగమేష్, రాఘవ, సాయిబాబు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో మామిళ్లవాయి బాలుడి సత్తా

**మొదటి బహుమతి సాధించిన బొర్రా కౌశిక్**



**అశ్వాపురం, మార్చి 24 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మారుమూల గ్రామమైన మామిళ్లవాయి గ్రామానికి చెందిన బాలుడు బొర్రా కౌశిక్ రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని సాధించాడు. చిన్న వయసులోనే క్రీడా రంగంలో తన ప్రతిభను చాటుతూ మండలానికి, గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు.గ్రామీణ ప్రాంతానికి చెందిన కౌశిక్ ఆర్చరీ క్రీడపై ప్రత్యేక ఆసక్తితో కృషి చేస్తూ రాష్ట్ర స్థాయిలో ఈ విజయాన్ని అందుకోవడం విశేషంగా నిలిచింది. “పిట్ట కొంచెం కూత గానం” అన్నట్లుగా చిన్న వయసులోనే తన ప్రతిభను నిరూపించి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు.మారుమూల గ్రామం నుంచి వచ్చిన బాలుడు ఈ స్థాయిలో విజయం సాధించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కౌశిక్ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## సేవారత్న జాతీయ పురస్కారానికి అశ్వాపురం మండలం వాసి ఎంపిక



**అశ్వాపురం, మార్చి 24 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, గొల్లగూడెం గ్రామానికి చెందిన ఇల్లటూరి మహేష్ సేవారత్న జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ పురస్కారాన్ని (బహుజన సాహిత్య అకాడమీ) ప్రకటించింది. ఈ విషయాన్ని అకాడమీ జాతీయ అధ్యక్షుడు (నల్ల రాధా కృష్ణ) అధికారిక లేఖ ద్వారా తెలియజేశారు.ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం అకాడమీ నిర్వహిస్తున్న 18వ జాతీయ మహాసభల సందర్భంగా మార్చి 15, 2026న (తిరుపతి)లో జరగనుంది. సమాజ సేవా రంగంలో చేసిన సేవలను గుర్తించి మహేష్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అకాడమీ తెలిపింది.ఇల్లటూరి మహేష్ ప్రస్తుతం మణుగూరు డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ సమాజానికి సేవలు అందిస్తున్నందుకు గాను ఈ జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికైనట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో పురస్కార గ్రహీతలకు స్మారక చిహ్నం, ప్రశంసాపత్రం మరియు ప్రతినిధి ఫైల్ అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. .మహేష్‌కు జాతీయ స్థాయి పురస్కారం లభించడంతో జిల్లాలోని పలువురు సామాజిక, సాహిత్య వేత్తలు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## అజయ్ బాబా మృతికి నివాళి

**అంత్యక్రియల ఖర్చులకు సర్పంచ్ ఆర్థికసాయం**



**అశ్వాపురం, మార్చి 24 (నినాదం):** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన కీర్తి అజయ్ బాబా అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.మృతుడి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000లను సర్పంచ్ మర్రి సంధ్య ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ మానవత్వాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, నాయకులు శ్యామల యాదగిరి రెడ్డి, రామగిరి భాస్కర్, సాంబయ్య, పాయం సీతారాములు, పాయం ఎర్రయ్య, శ్రీను, మహేష్, సురేష్ తదితరులు పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 10 మార్చి 2026


## చమురు ధరలతో మార్కెట్ల కుదేలు

### రూపాయి విలువ పడడంతె దేశీయ మార్కెట్లపై ప్రభావం

**న్యూఢిల్లీ,మార్చి9(నినాదం):** పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర వంద డాలర్లు దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు అయిన భారత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందనే అంచనాలు మదుపర్లను కలవరపెడుతున్నాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిలో ఉండడం, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి భారీగా పతనమవడం దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావం చూపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాల్లో కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (78,918)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 2000 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పతనమైంది. మరో ఆరు వందల పాయింట్లు కిందకు వెళ్లింది. చాలా రోజుల తర్వాత సెన్సెక్స్ 70,000 పాయింట్ల దిగువకు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2037 పాయింట్ల నష్టంతో 76,881 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా భారీగా నష్టపోయింది. 2.5 శాతానికి పైగా పడిపోయింది. ప్రస్తుతం 624 పాయింట్ల నష్టంతో 23,826 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో ఎమ్‌సీఎక్స్ ఇండియా, కోల్ ఇండియా మొదలైన షేర్లు మాత్రమే స్వల్ప లాభాల్లో ఉన్నాయి . ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనో మిండా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్బీఐ, హిందుస్థాన్ పెట్రో మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1587 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2280 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.32గా ఉంది.

## ఆర్థిక సంక్షభంతో తగ్గుతున్న పసిడిధరలు

### -బంగారం, వెండిపై స్వల్పంగా తగ్గుదల

**న్యూఢిల్లీ,మార్చి9(నినాదం):** గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు సోమవారం మరింత కిందకు వచ్చాయి. అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ బంగారం, వెండి ధరలు మాత్రం పడిపోతుండడం నిపుణులకు ఆశ్చర్యం కలిగిస్తోంది. సోమవారం వెండి కేజీకి రూ.5 వేల మేర తగ్గింది. మరోవైపు బంగారం ధర కూడా భారీగా తగ్గింది. సోమవారంఉదయం 10:30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,61,680కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే దాదాపు రూ.1960 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,200 దగ్గర ఉంది. ముందటి రోజు ధరతో పోల్చుకుంటే రూ.1800 మేర తగ్గింది. మరోవైపు వెండి కూడా భారీ తగ్గుదల నమోదు చేసింది. బుధవారం కిలోకు రూ.5 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.80 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.90 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

## వివదాలకు నేను దూరం పార్టీ ప్రయోజనాలే ముఖ్యం

### మీడియాతో వేం నరేందర్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి9(నినాదం):** తాను వివాదాలకు దూరమని రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద వేం నరేందర్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పార్టీ ప్రయోజనాలే తన ప్రయోజనాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి తన వంతుగా చేయగలిగింది చేస్తానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌తో తనకు స్నేహం ఉందని చెప్పారు. అయితే సోషల్ మీడియాలో ఏం జరుగుతుందో తనకు తెలియదన్నారు. తనకు కొత్త విషయాలు నేర్చుకోవడమంటే ఇష్టమని పేర్కొన్నారు. ఇన్ని రోజులు తన పని.. పద్ధతి ఒకలా ఉండేదని.. ఇకపై మరోలా ఉంటుందన్నారు. రాజ్యసభకు అవకాశం కల్పించిన పెద్దలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభకు ఎన్నికైనట్లుగా తాను ధృవీకరణ పత్రాన్ని తీసుకున్నానని చెప్పారు. 2004 నుంచి 2009 వరకు తాను ఎమ్మెల్యేగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఇప్పటి నుంచి పార్లమెంట్ వేదికగా పని చేయబోతున్నానని తెలిపారు. తెలంగాణ సమస్యల పరిష్కారం కోసం రాజ్యసభలో పోరాడతానని వేం నరేందర్ రెడ్డి వెల్లడించారు.

## ఎసిబి వలలో చిక్కిన పోలీసులు

### లక్ష లంచం తీసుకుంటుండగా పట్టివేత

**హైదరాబాద్,మార్చి9(నినాదం):** సైబర్ క్రైం కేసులో అరెస్టు చేయకుండా ఉండడానికి ఫిర్యాదుదారుడు నుంచి లంచం తీసుకుంటూ ఇద్దరు ఆరఎస్సైలు ఏసీబీకి చిక్కారు. మల్కాగిజిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బీ నగర్ సైబర్‌క్రైం పోలీసు స్టేషన్‌కు చెందిన ఇద్దరు ఎస్సైలు ప్రమోద్ గౌడ్ , జటావత్ బాబు నాయక్ సోమవారం రూ. లక్ష లంచం తీసుకుంటుండంగా పట్టుబడ్డారు. ఎల్‌బీ నగర్ చౌరస్తాలో ఎస్సై జటావత్ బాబు ఈ డబ్బును తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో దాడుల నిర్వహించి పట్టుకున్నారు. లక్ష రూపాయల నగదును పట్టుకుని ఇద్దరిని అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎవరైనా విధుల ఉల్లంఘులకు పాల్పడి లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని ఏసీబీ శాఖ సూచించింది. సోషల్ మీడియా నంబర్ 9440446106 అనే వాట్సప్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించింది.

## వివేకా హత్య కేసులో విచారణ

### సిబిఐ ఫైల్స్ ఇండెక్స్ కోరిన నిందితులు

**కడప,మార్చి9(నినాదం):** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై సీబీఐ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. నిందితులు సీబీఐకోసం కాకుండా, ముందుగా సిట్ దర్యాప్తు చేసిన వివరాలను అందజేయాలని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ ఇచ్చిన 13 లక్షల ఫైల్స్‌ను ఇండెక్స్ రూపంలో పొందుపరిచి ఇవ్వాలని నిందితులు కోర్టును కోరారు. సీబీఐ అందజేసిన 13 లక్షల డిజిటల్ ఫైల్స్‌లో కొన్ని ఓపెన్ అవ్వలేదని కోర్టుకు నిందితుల న్యాయవాదులు తెలిపారు. అందువల్ల సీబీఐ ఇచ్చిన ఫైల్స్‌ను ఇండెక్స్ రూపంలో పొందుపరిచి అందించాలని కోరారు. నిందితుల న్యాయవాదుల అభ్యర్థనలను న్యాయస్థానం పరిశీలించింది. ఓపెన్ కాని ఫైల్స్‌ను మంగళవారం కోర్టు సమక్షంలో ఓపెన్ చేయడానికి సీబీఐను ఆదేశించింది. ఈ కారణంగా, కేసులో తదుపరి విచారణను న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

## పోలవరం జిల్లాలో పులిసంచారం

### 20 రోజులుగా స్థానికుల ఆందోళన

**పోలవరం,మార్చి9(నినాదం):** పోలవరం జిల్లాలో గత 20 రోజులుగా పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. ఈ పులి మొదట్లో పోలవరం జిల్లాలోని అడవి ప్రాంతాల్లో, రంపచోడవరం, అడ్డతీగల మండలాల పరిసరాల్లో కనిపించింది. ఆ తర్వాత కొన్ని రోజుల పాటు తూర్పు గోదావరి జిల్లాలోకి వెళ్లి, ఏలేశ్వరం మండలం పరింతడక, మర్రివీడు ప్రాంతాల్లో పశువులపై దాడులు చేసింది. అక్కడ గేదెలు, దూడలను దాడి చేసి చంపేసింది. దీంతో అటవీ అధికారులు అప్రమత్తమై, పులిని బంధించేందుకు విస్తృతంగా చర్యలు చేపట్టారు. అయితే, పులి మళ్లీ తప్పించుకుని పోలవరం జిల్లాలోనికి తిరిగి ప్రవేశించింది. ప్రస్తుతం రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోని సర్రంపేట అడవి ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు సమీప గ్రామాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని, ఒంటరిగా తిరగవద్దని సూచించారు. పశువులను అడవి ప్రదేశాలకు తీసుకెళ్లి మేపవద్దని, రాత్రి వేళల్లో బయటకు రావద్దని, పశువులను సురక్షితంగా ఉంచాలని కోరారు. పులిని సురక్షితంగా బంధించేందుకు పెద్ద ఎత్తున గాలింపు, ఆపరేషన్ చర్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల వీరభద్రపురం, కొనలోవ, గొండోలు, గవరయ్యపేట, కొట్టంపాలెం వంటి గ్రామాల పరిసరాల్లో పులి జాడలు, పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. యేలేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతం నుంచి రాజవొమ్మంగి అటవీ ప్రాంతంలోకి పులి ప్రవేశించినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు.

# సోషల్ మీడియా అప్రమత్తతే మీకు భద్రత

**సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలి**

**నర్సింగ్ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం**

**డీఎస్పీ ఎం వెంకటరమణ**






**జగిత్యాల ప్రతినిధి, మార్చి10(నినాదం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎం వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు సైబర్ భద్రతపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియా లేదా మెసేజింగ్ యాప్‌ల ద్వారా అసభ్యకర సందేశాలు పంపడం, వేధించడం, బెదిరించడం వంటి చర్యలు సైబర్ నేరాల పరిధిలోకి వస్తాయని వివరించారు. ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్‌ల ద్వారా డబ్బులు అడగడం, వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. విదేశాల్లో ఉద్యోగం, గిఫ్ట్ పంపిస్తున్నామని చెప్పి డబ్బులు అడిగే మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఫిషింగ్ లింకులు పంపించి డేటా దొంగిలించడం, ఓటీపీలు తీసుకోవడం వంటి మోసాలపై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించడం, ప్రైవసీ సెట్టింగ్స్ సరిచేసుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం వంటి భద్రతా చర్యలను పాటించాలని తెలిపారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని, అలాగే హ్ట్జూం://ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే సమాచారం అందిస్తే మోసపోయిన డబ్బులు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, సైబర్ క్రైమ్ ఎస్.ఐలు కృష్ణ, దినేష్, టౌన్ ఎస్.ఐ సుప్రియా, కళాశాల సిబ్బంది మరియు సుమారు 250 మంది నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## హాస్టల్లో విషాదానికి కారణం ఏ వంటకం ..?

**హాస్టల్ లోని మటనా,తల్లిదండ్రుల వంటకమా?**

**24 మంది విద్యార్థినులకు అస్వస్థత**

**13 మందిని ఆస్పత్రికి తరలింపు**

**మణుగూరు బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఘటన**



**కొత్తగూడెం, మార్చి 09 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ అనుమానంతో 24 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వారిలో 13 మందిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.ఆదివారం తల్లిదండ్రులు హాస్టల్‌కు వచ్చి చికెన్ బిర్యానీ, ఫిష్ ఫ్రై, ఇతర ఆహార పదార్థాలు తీసుకురావడంతో వాటి వల్లే సమస్య వచ్చిందని కొందరు చెబుతుండగా, పాఠశాలలో వండిన మటన్ చెడిపోయి ఉండటమే కారణమన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి కొందరు విద్యార్థినులకు కడుపునొప్పి, వాంతులు రావడంతో సోమవారం ఉదయం పరిస్థితి విషమించిన వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

**కారణంపై అనుమానాలు....**

మటన్ వండేటప్పుడు వాసన వచ్చినా పట్టించుకోకుండా వండారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అస్వస్థతకు గురైన విద్యార్థినుల్లో కొందరి తల్లిదండ్రులు హాస్టల్‌కు రాకపోవడంతో ఈ ఘటనపై మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆస్పత్రిలో పరామర్శ....**

అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

**ప్రిన్సిపాల్ గైర్హాజరు పై విమర్శలు...**

ఘటన సమయంలో సెలవులో ఉన్న ప్రిన్సిపాల్ ఆలస్యంగా పాఠశాలకు రావడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. గురుకులాల నిర్వహణ, ఆహార నాణ్యతపై అధికారులు దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పోలయ్య కవి కూకట్లపల్లికి ఘన సన్మానం

**హైదరాబాద్, బాగ్ లింగంపల్లి(నినాదం):** శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సాయంత్రం శంకరం ఫౌండేషన్ భారత సాహిత్య అనువాద ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కళారత్న డాక్టర్ బిక్కికృష్ణ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం కవిసమ్మేళనం సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డా.రాధా కుసుమ సమన్వయ కర్తగా ఏర్పాటు చేసిన కవిసమ్మేళనంలో హైదరాబాద్ నివాసి ప్రముఖ కవి రచయిత నటుడు పోలయ్య కవి కూకట్లపల్లి పాల్గొని "ఓ నవభారత నారీమణి నీకు వందనం.. "అభివందనం" శీర్షికన"

"నిన్న నీవు ఒక ఆడపిల్లవు...
"నేడు అగ్గి పుల్లవు...
"నిన్న నీవు కమ్మని కలవు
"నేడు అందమైన అలవు...
"నిన్న నీవు పెరట్లో తులసి మొక్కవు
"నేడు గర్భం దాల్చిన గంధపు చెక్కవు...
"నిన్న గుట్టుగా కాపురం చేసే గృహిణివి
"నేడు సామ్రాజ్యాన్నేలే బిజినెస్ మాగ్నెట్ వి...
"నిన్న నీవు అబలవు
"నేడు అగ్నిశిఖవు ఆదిపరాశక్తివి...
"ఓ మహిళా మణిదీపమా..!
"నీకిదే నా వందనం అభివందనం" అంటూ

స్త్రీ ఔన్నత్యాన్ని చాటే చక్కని కవితను గానం చేసిన పోలయ్య కవి కూకట్లపల్లిని శంకరం ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు యలపర్తి ధనలక్ష్మి గజల్ క్వీన్ వాసిరెడ్డి మల్లేశ్వరి ఘనంగా సన్మానించారుఈ సభలో జస్టిస్ బి.చంద్రకుమార్ రచించిన నాలుగు పుస్తకాలను జస్టిస్. టి. రజని ఆవిష్కరించారు.డా. కోగంటిఉషారాణి...అలేఖ్య...డా. రాధాకుసుమ పుస్తక సమీక్ష చేశారుఈ సభలో ఆత్మీయ అతిథులుగా....డా.జల్దీ విద్యాధర్... డా.రఘు అరికపూడి మరియు డా.విజయలక్ష్మి పండిట్..గజల్ క్వీన్ వాసిరెడ్డి మల్లేశ్వరి యమునా పాఠక్ తదితర మహిళామూర్తులు హాజరై స్త్రీ సాధికారతపై చక్కని ఉపన్యాసాలు ఇచ్చారు.తదనంతరం అతిథులకు వివిధ సాహిత్య సేవ కళా రంగాలలో విశిష్ట సేవలనందించిన కళాకారులను మహిళా మణులను కీర్తిస్తూ కమ్మగా కవితాగానం చేసిన కవులను కవయిత్రులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శంకరం ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు యలపర్తి ధనలక్ష్మి డా.బిక్కి కృష్ణ ఘనంగా సన్మానించారు.

## సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభం

**హైదరాబాద్,మార్చి9(నినాదం):** తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ శాఖ యువతను అత్యవసర సేవలు చేరుకునే ముందు ప్రథమ స్పందనకారులుగా తయారు చేయడానికి 'సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ శిక్షణ కార్యక్రమం 09నుండి 15-2026 వరకు మొత్తం ఏడు రోజుల పాటు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని సోమవారం నాడు హైదరాబాద్‌లోని పీజీ కాలేజ్, సైఫాబాద్‌లో ÷ర్ సర్వీసెస్ డైరెక్టర్ జి.వి. నారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమం అన్ని శాఖలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, ముఖ్యంగా ఎయిర్ రైడ్స్, కెమికల్ దాడులు, న్యూక్లియర్ ప్రమాదాలు మరియు ఇతర విపత్తుల సమయంలో శిక్షణ పొందిన వాలంటీర్లు ప్రభుత్వ శాఖలకు సహకరించగలరని చెప్పారు. ఈ శిక్షణలో వాలంటీర్లకు రక్షణ చర్యలు, అగ్ని మాపక చర్యలు, ఫస్ట్ ఎయిడ్ చికిత్స, గుంపు నియంత్రణ మరియు సహాయక సామగ్రి పంపిణీ వంటి అంశాలలో శిక్షణ ఇవ్వబడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో వాలంటీర్లు పోలీస్, ÷ర్ సర్వీసెస్, ఎన్‌డీఆరఎఫ్ మరియు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేస్తారు. అలాగే ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. శిక్షణ పొందిన వాలంటీర్లతో బలమైన కమ్యూనిటీ ఏర్పడడం అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరఎఫఓ ఎమ్‌జడ్-1 బి. సుధాకర్ రావు, ప్రిన్సిపల్ డి. కరుణ సాగర్, వైస్ ప్రిన్సిపల్ ఈ. రామా మరియు ÷ర్ శాఖకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎఐ మీద కాదు ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

**అమరావతి,మార్చి9(నినాదం):** కల్తీ పాలు తాగిన ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం రాజమండ్రి ఆసుపత్రిలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకొని, బాధిత కుటుంబాలను ఓదర్చారు. ఈ ఘటనలో 11 మంది మరణించగా, ఇంకా 9 మంది ప్రాణాలతో కొట్టుమిట్టాడటం చూస్తే, రాష్ట్రంలో కనీసం స్వచ్ఛమైన పాలు కూడా అందించడంలో నిఘా పెట్టలేని ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత అంటూ మండిపడ్డారు. ఏఐ మీద పెట్టే శ్రద్ధలో పావు వంతైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద పెట్టాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. జనాభా కనమని చెప్పడం కాదు. ఉన్న వాళ్లకు ప్రజారోగ్యంపై భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి కల్తీ పాల ఘటనలో సంభవించిన 11 మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలేనని ఆరోపించారు. చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని, చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేవారు. రాష్ట్రంలో పాలు కల్తీ, నెయ్యి కల్తీ, మద్యం కల్తీ, వాగ్దానాలు కల్తీ. మొత్తం పాలనే కల్తీ అని విమర్శించారు. 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండా వరలక్ష్మి డైరీ నడుస్తుంటే చర్యలేవి ? తనిఖీలు ఎక్కడ ? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు .. పూర్తి నిర్లక్ష్యమని అన్నారు. సైతాన్ సైన్యానికి ఆపద వస్తే తప్పా జగన్ మోహన్ రెడ్డి సైతం బయటకు రారని ఆరోపించారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు వ్యక్తుల బలి

**మంచిర్యాల ,మార్చి9(నినాదం):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మేదరిపేటలో విషాదం నెలకొంది. ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోల్ బంక్ నుంచి ఎత్తైన ఇనుప స్టాండ్ ను తీసుకెళ్లే క్రమంలో మెయిన్ లైన్ విద్యుత్ తీగలు స్టాండ్ కు తగలడంతో ఇద్దరు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. మృతులు మాదాపూర్‌కు చెందిన చల్ల లక్ష్మీనారాయణ ( 45 ), వెల్గనూర్‌కు చెందిన చందనగిరి నాగరాజు (40) గా గుర్తించారు. ఇరువురు స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. ఇద్దరి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బంకు నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, నష్ట పరిహారం అందించాలని కోరుతూ మృతుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సై తహసీనుద్దీన్ ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి వివరాలు సేకరించారు.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘనంగా వీడ్కోలు

**హైదరాబాద్,మార్చి9(నినాదం):** మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఘనంగా వీడ్కోలు పలికింది. బేగంపేట ఎయిర్ పోర్ట్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాను అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారితో కరచాలనం చేసి ఆత్మీయంగా పలకరించారు.

## గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధరలు

### కేంద్రంతో గిరిజన కార్పోరేషన్ ఒప్పందం

**న్యూఢిల్లీ,మార్చి9(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులు సేకరించిన మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ కి కనీస మద్దతు ధర అందించడానికి భారత ప్రభుత్వం, తెలంగాణ గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్-చైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ సబ్యసాచి ఘోష్, న్యూఢిల్లీలోని ట్రైఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రాజమురుగన్, ఎంఓయూపై సంతకం చేశారు. నిర్దేశిరచిన మార్గదర్శకాల ప్రకారం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర స్థాయిలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది, గిరిజన సంక్షేమ శాఖ కింద ఉన్న తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ రాష్ట్ర స్థాయిలో అమలు సంస్థగా పనిచేస్తుంది. అవగాహన ఒప్పందంపై సంతకం చేయడంతో, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక కార్యక్రమం నెరవేరింది. ప్రధానంగా చిన్న అటవీ ఉత్పత్తుల సేకరణపై ఆధారపడిన గిరిజన రైతులు కనీస మద్దతు ధర ఏర్పాటు ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతారు. ÷ూష్ట్రంలోని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల అధికార పరిధిలో అవసరమైన గోడౌన్లు మరియు హాత్ బజార్‌ల నిర్మాణానికి మద్దతు ఇస్తుంది .

## మద్యం కేసులో ఇడి దూకుడు

### -నిందితులకు నోటీసులు జారీ

**అమరావతి,మార్చి9(నినాదం):** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ దూకుడు పెంచింది. మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, వెంకటేష్ నాయుడు, చాణక్యలకు ఈడీ నోటీసులు జారీ చేసింది. బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను తీసుకురావాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొంది. విచారణకు హాజరుకావాలని ఈడీ ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ మద్యం స్కామ్‌లో వేల కోట్ల రూపాయల కమీషన్లు, మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే రూ.441 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సీఐడీ సిట్ ఇచ్చిన రిపోర్టుల ఆధారంగా కీలక నిందితులకు సంబంధించిన ఆస్తులను భారీ ఎత్తున జప్తు చేసింది. ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి, చాణక్య, వాసుదేవరెడ్డికి చెందిన రూ.441 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సిందే

### -దక్షిణమధ్య రైల్వే జిఎంకు బిఆర్ఎస్ వినతి

**హైదరాబాద్,మార్చి9(నినాదం):** బీఆరఎస్ నాయకులు, మాజీ ఎంపీ బొయినపల్లి వినోద్‌కుమార్ , మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌బాబు సోమవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తో సోమవారం భేటీ అయ్యారు. కాజీపేట రైల్వే డివిజన్ తో పాటు స్థానికులే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ కావాలని 40 ఏళ్ల నుంచి డిమాండ్ ఉందని, అయితే కేంద్రం పదేళ్ల క్రితం వ్యాగన్ ఫ్యాక్టరీ కోసం ప్రకటన చేసిందని తెలిపారు. స్థానిక నాయకులు ఈ ప్రాంత రైతులతో మాట్లాడి తక్కువ ధరతో భూమి ఇవ్వడానికి ఒప్పుకున్నారని వివరించారు. అయితే ఫ్యాక్టరీలో స్థానికులకు కాకుండా ప్రైవేట్ వారిచే పనులు చేస్తున్నట్టు జీఎం పేర్కొన్నారన్నారు.